ఆంధ్రజ్యోతి


ANDHRAJYOTHY

జగిత్యాల

జిల్లా వార్తలు

5★★

బుధవారం 7 మే 2025



నెలలోపే మహిళా కమిషన్ ఫిర్యాదుల పరిష్కారం 6

- త్వరలో రాష్ట్ర స్థాయిలో కౌన్సెలింగ్ సెంటర్ ఏర్పాటు
- రాష్ట్ర మహిళా కమిషన్ చైరపర్సన్ నేరెళ్ల శారద

కొండగట్టులో పోటెత్తిన భక్తులు 7

కొత్త కార్డులకు రేషన్ పంపిణీ షురూ..



మొత్తం రేషన్‌కార్డుల వివరాలు..

కార్డు రకం	కార్డుల సంఖ్య	యూనిట్ల సంఖ్య	కేటాయింపు (మెట్రిక్ టన్నుల్లో)
ఆహార భద్రతకార్డు	2,95,517	9,06,816	5,440.896
అంత్యోదయ కార్డు	14,482	38,443	506.870
అన్నపూర్ణ కార్డు	143	165	1,430
మొత్తం	3,09,742	9,45,424	5,949.196

- **జిల్లాలో నూతనంగా 2,645 మంజూరు**
- **3,09,742కు చేరిన ఆహార భద్రతకార్డుల సంఖ్య**
- **మొత్తం 5,949.196 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయింపు**

జిల్లాలో కొత్త రేషన్‌కార్డుల వివరాలు..

నూతనంగా మంజూరైనవి	2,645
యాడ్ అయిన యూనిట్లు	47,006
వీరికి కేటాయించిన బియ్యం మెట్రిక్ టన్నులు	277.720

పకడ్బందీగా రేషన్‌బియ్యం పంపిణీ

జిల్లాలోని అన్ని రేషన్ దుకాణాల్లో పకడ్బందీగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. ఇప్పటికే రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా చేశాం. ఈనెల నుంచి కొత్త రేషన్‌కార్డు దారులకు సైతం బియ్యం అంది స్తున్నాం. రేషన్‌బియ్యం విక్రయించినా, కొనుగోలు చేసినా చర్యలు తీసుకుంటాం.

-జితేందర్‌రెడ్డి, జిల్లా పౌరసరఫరా శాఖ అధికారి

జగిత్యాల, మే 6 (ఆంధ్రజ్యోతి): కొత్తగా రేషన్ కార్డులు పొందిన వారికి ఈనెల నుంచే బియ్యం అందనున్నాయి. జిల్లాలో కొత్తగా 2,645 ఆహార భద్ర తా కార్డులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇప్పటి కే ఉన్న కార్డుల్లో పిల్లలను చేర్చేందుకు గతంలో మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకొని జిల్లా పౌరసరఫరా అధికారి, ఇతర ఉన్నతాధికారుల వద్ద పెండింగ్ అని చూపించిన వాటిని కూడా ప్రభుత్వం పరిష్కరించింది. దీంతో కొత్తగా 47,006 మంది లబ్ధిదారులు పెరిగారు. కొత్త లబ్ధిదారులకు ఈనెల రేషన్ కోటా కింద 277.720 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం విడుదల చేసింది. రేషన్‌కార్డుల కోసం జిల్లాలో వేల సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నట్లు అంచనా ఉంది. కొందరికే మంజూరు కాగా మిగితా దరఖాస్తుదారులు తమకు రేషన్‌కార్డు ఎప్పుడు వస్తుందోనని ఎదురు చూస్తున్నారు.

● ఎన్నికల హామీ మేరకు...

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అర్హులకు కొత్త రేషన్ కార్డులిస్తామని ప్రకటించింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దరఖాస్తులు స్వీకరించింది. ప్రజాపాలనలో సుమారు 50 వేల మందికి పైగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోగా మరికొందరు పిల్లల పేర్లు ఎక్కించేందుకు కూడా దరఖాస్తులు చేసుకున్నారు. ఆ తర్వాత బీసీ కుల గణన సందర్భంలో పలువురు దరఖాస్తులు సమర్పించారు. ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తులకు అవకాశం ఇవ్వడంతో దాదాపు 15 వేల వరకు దరఖాస్తులు వచ్చాయి. కుల గణన సమయంలో వచ్చిన దరఖాస్తుల సర్వే...రేషన్ కార్డుల కోసం పెద్ద ఎత్తున దరఖాస్తుల ఆధారంగా ప్రభుత్వం సర్వే చేసినట్లు తెలిసింది. దీంతో జిల్లాలో కేవలం 2,645 కొత్త ఆహార భద్రతా కార్డులను మంజూరు చేశారు. కొందరికే మంజూరు చేయడంపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

● మిగిలిన వారికి ఎప్పుడో..?

కొత్త రేషన్‌కార్డుల కోసం జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం బీసీ కుల గణనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులను ఎంపిక చేసి కొద్ది మందికే ఇవ్వడంతో మిగిలిన వారికి ఎదురుచూపులు తప్పడం లేదు. అయితే మిగిలిన దరఖాస్తులు పరిశీలించి ఎప్పుడు కార్డులు ఇచ్చి బియ్యం కోటా కేటాయిస్తారో తెలి యడం లేదు. అదేవిధంగా పిల్లల పేర్లు ఎక్కిం చేందుకు దరఖాస్తు చేసుకున్న వారిలోనూ అయో మయ పరిస్థితి నెలకొంది.

అనాథ పిల్లలకు ఆర్థికసాయం

జగిత్యాల, మే 6 (ఆంధ్రజ్యోతి): తల్లి దండ్రులు అనారోగ్యంతో మృతి చెంది అనాథలైన ముగ్గురు పిల్లలకు జగి త్యాల సామాజిక సేవకుడు సూరజ్ శివ శంకర్ ఆర్థిక సహాయం అందిం చారు. సిద్దిపేట జిల్లా తొక్కుట మండ లం ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన ముగ్గురు పిల్లలకు రూ.7 వేలు ఆర్థిక సహాయం అందించారు. జిల్లాలోని బీమారం మండలం గోవిందారం గ్రా మానికి చెందిన ఓ బాధిత ముగ్గురు చిన్నారులకు రూ.3వేలు ఆర్థిక సహా యం అందించాడు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సేంద్రియ పద్ధతిలో సాగు చేయాలి

రాయికల్, మే 6 (ఆంధ్రజ్యోతి): సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. మండలం లోని భూపతిపూర్ గ్రామంలో మంగళ వారం పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తల ఆధ్వర్యం లో రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు యూరియా తక్కువ వాడ టం, పంట మార్పిడి, సాగునీటిని ఆదా చేయడంపై సూచనలు చేశారు. కార్యక్ర మంలో శాస్త్రవేత్తలు డాక్టర్ పద్మజ, డాక్టర్ మధుకర్, ఏవో ముక్తేశ్వర్, ఉద్యాన అధికారి స్వాతి, పీఏసీఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి, ఏఈవో పద్మా వతి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల అర్బన్, మే 6 (ఆంధ్ర జ్యోతి): ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు డీఈఈసెట్ 2025 డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ మరియు డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి దరఖాస్తు లు ఆహ్వానిస్తునట్లు జిల్లా విద్యాధికారి రాము తెలిపారు.

'విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు'

జగిత్యాల అర్బన్, మే (ఆంధ్రజ్యోతి): జిల్లాలో విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఇందుకు అందరూ సహకరించాలని విద్యుత్ నోడల్ అధికారి చీఫ్ ఇంజనీర్ వెంకటరమణ పిలుపునిచ్చారు. జగిత్యాల సర్కిల్ పరిధిలోని అధికారులతో ఆయన మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రత వారోత్సవాల సందర్భంగా తీసుకోవాల్సి జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ సాలియా నాయక్, సేఫ్టీ ఆఫీసర్ గంగారాం, రాజిరెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

జీవనోపాధికి సహాయం చేయండి

● కలెక్టర్‌కు మావోయిస్టు మాజీ కార్యదర్శి వసంతక్క వినతి



కలెక్టర్ సత్యప్రసాద్‌కు వినతిపత్రం ఇస్తున్న వసంతక్క

జగిత్యాల, మే 6 (ఆంధ్రజ్యోతి): జీవనోపాధికి తగిన సహాయం చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్‌ను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావుతో కలిసి మావోయిస్టు మాజీ కార్యదర్శి వసంతక్క కోరారు. మంగళవారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చి కలెక్టర్ సత్యప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కంకేర్ జిల్లా బస్తార్ డివిజన్ ఏరియాలో గతంలో మావోయిస్టు కార్యదర్శిగా పనిచేసిన గాంబల్ అలియాస్ మమత అలియాస్ వసంతక్క ఇటీవల జన జీవన స్రవంతిలో కలిసి స్వస్థలమైన కోరుట్లకు వచ్చి నివాసం ఉంటున్నారు. ఈ సందర్భంగా వసంతక్క కలెక్టర్ సత్యప్రసాద్‌ను కలిశారు. తన జీవనోపాధి కోసం తగిన సహాయాన్ని అందించాలని, తన కుమార్తెకు ఉద్యోగ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ రావు మాట్లాడుతూ వసంతక్క జీవనోపాధికి అవసరమైన సహకారాన్ని ప్రభుత్వ పరంగా అందించడానికి కృషి చేస్తానన్నారు.

అంజన్నను దర్శించుకున్న న్యాయాధికారి

మల్యాల, మే 6(ఆంధ్రజ్యోతి): జగిత్యాల ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ న్యాయాధికారి రత్న పద్మావతి మంగళవారం కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో స్వామి వారి సన్నిధిలో పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వ దించారు. వారి వెంట ఆలయ పర్యవేక్షకులు హరిహరనాథ్, ఇన్‌స్పెక్టర్ అశోక్, ఏఎస్సై చిలుక శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

'గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి'

బీర్‌పూర్, మే 6 (ఆంధ్రజ్యోతి): గ్రామాల సమగ్రఅభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. పరిపాలన సౌలభ్యం కోసమే నూతన గ్రామపంచాయతీలు ఏర్పాటు చేశామని ఆయ న పేర్కొన్నారు. మంగళవారం బీర్‌పూర్ మండ లంలో పర్యటించిన ఆయన మండలంలోని కొల్వాయి గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మం దిర్ కార్యక్రమాలలో భాగంగా రూ.20 లక్షలతో నిర్మిస్తున్న పల్లె దవాఖానాను, 15 లక్షల నిధులతో ఇటీవల నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. తాళ్ళధర్మారం గ్రామంలో 20లక్షల రూపాయలతో నిర్మిస్తున్న పల్లె దవాఖానా నిర్మాణపు పనులను పరిశీలిం చి, చిత్రవేణిగూడెంలో నిర్మిస్తున్న 40 ఇంది రమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. మంగేళ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి రామ లింగేశ్వర స్వామి ఆలయం వరకు 20 లక్షలతో వేసిన సీసీ రోడ్డును పరిశీలించి ఆలయ పునః నిర్మాణపు పనులకు భూమిపూజ చేశారు. ఎస్సీ కాలనీలో 5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం గొండుగూడెం నూతన గ్రామ పంచాయతీ భవణ నిర్మానానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో నూతనంగా ఎస్టీ గ్రామ పంచాయతీ ఏర్పాటు కావడం అభినంద నీయమని అన్నారు. నూతన గ్రామ పంచా యతీ, పాఠశాల, సంఘ భవనాలకు ఎమ్మెల్యే నిధుల నుంచి విడుదల చేస్తానని అన్నారు. గ్రామంలో 18 లక్షలతో రహదారుల నిర్మాణం చేపడతామని, ఈజీఎస్ ఉపాధిహామీ పనుల్లో కాలువల పూడిక తీయాలని అధికారులను కోరారు. సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి పనిచేసి జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధికి కృషిచేస్తా నని తెలిపారు. అర్హులందరికి ఇంది రమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని ఎవరూ ఆందో ళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అనంత రం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మహంకాళి హనుమయ్య అనారోగ్యంతో బాధప డుతుండంతో పరామర్శించారు. కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్లు ముప్పాల రాం చంధర్ రావ్, మందాటిసాగర్, ఎమ్మార్వో ముతాజుబ్దిన్, ఎంపీడీవో లచ్చాలు, డిప్యూటి డీఎం అండ్ హెచ్‌వో శ్రీనివాస్, పంచాయతీ రాజ్ డీఈ మిలింద్, డిప్యూటి తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్‌ఐ శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు శారధ నరేంధర్, మహంకాళి రాజన్న ఉన్నారు.



పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్

అభివృద్ధి పనుల పరిశీలన

జగిత్యాల అర్బన్, మే 6(ఆంధ్రజ్యోతి): జగి త్యాల పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతితో కలిసి పరిశీలించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడు తూ సిమెంట్ రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఎట్టి పరిస్థితిల్లోను నాణ్యతలో రాజీ పడకూడదని మున్సిపల్ ఇంజ నీర్లకు సూచించారు.

'ఇసుక నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి'

జగిత్యాల, మే 6 (ఆంధ్రజ్యోతి): నిర్మాణరంగానికి అవసరమైన ఇసుక స్థానికంగా అందుబాటులో ఉండే విదం గా జిల్లా కేంద్రంలో ఇసుక నిల్వ కేంద్రా న్ని ఏర్పాటు చేయాలని కోరుతూ కలె క్టర్ సత్యప్రసాద్‌కు మాజీ మంత్రి జీవన్ రెడ్డి లేఖ రాశారు. ఇసుకను పొంద డానికి నిర్మాణదారులు అనేక ఇబ్బంద లు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఇసుక అక్రమరవాణాపై రెవెన్యూ, మైనిం గ్ అధికారులచే విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణం లో ఖాళీగా ఉన్న రాజ రాజేశ్వర స్వామి దేవస్థానంకు చెందిన సుమారు 5 ఎకరా ల స్థలంలో ఇసుక స్టాక్ పాయింట్‌ను ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు పంపిన లేఖలో తాటిపర్తి జీవన్‌రెడ్డి కోరారు.

ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలి

కోరుట్ల రూరల్, మే 6 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని ప ట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు వెంకటాపూర్, కల్వకోట గ్రా మాల్లో మంగళవారం ప్రచారం నిర్వ హించారు. కళాశాల ఫలితాల్లో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ప్రిన్సిపాల్ గౌసుర్ రహమాన్, ఎన్‌ఎస్‌ఎస్ పీవో గంగప్రసాద్ ఉన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



మహిళా సంఘాలకు చెక్కు అందిస్తున్న డీఆర్‌డీవో రఘువరన్

● జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్

జగిత్యాల, మే 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకో వాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూని యన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లాలోని గ్రామీణ మరియు పట్టణ మహిళా సంఘం సభ్యులకు రుణ మేళా నిర్వహిం చారు. ఇందులో భాగంగా మహిళా సంఘం సభ్యు లకు కలిపి రూ.25 కోట్ల జంబో చెక్కు ప్రదానం చేస్తూ మహిళా సంఘం సభ్యులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ రఘువరన్, ముఖ్య అతిధిగా వచ్చిన నిజామా బాద్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ అధికారిణి అరుణ సవిత మా ట్లాడుతూ మహిళా సంఘాలకు బ్యాంక్ రుణా లు ఇవ్వడంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా ముందు వరుసలో ఉంటుందని అన్నారు. మహిళలు బ్యాంక్ రుణాలు పొంది ఆర్థికంగా ఎదిగి వారి కుటుంబాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని తెలిపారు. ఇందుకు యూనియన్ బ్యాంక్‌ఆఫ్‌ఇండియా పూర్తి సహకారం అంది స్తుందని పేర్కొన్నారు. మహిళల వ్యాపారాల అభివృద్ధికి, తిరిగి బ్యాంక్ ఋణం పొందడానికి క్రమానుగత చెల్లింపులు దోహదపడతాయని తెలిపారు. నారీ శక్తి కార్యక్రమం కింద వ్యక్తిగత రుణాలు పొందాలని కోరారు. తక్కువ సమ యంలోనే రూ.25 కోట్ల రుణాలు మంజూరు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి మేనేజర్‌లకు, సహకరించిన సెర్ప్ డీపీ ఎం, ఏపీఎంలను, మెప్మా రిసోర్స్ పర్సన్‌లకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్ర మం లో మెప్మా ఏవో దుర్గపు శ్రీనివాస్ గౌడ్, ఏపీడీ చరణ్‌దాస్, డీపీఎం మాణిక్యరెడ్డి, డీఎంసీ సునీత, సెర్ప్ ఏపీఎంలు, సీసీలు, వీఓఏలు, మెప్మా టీఎంసీలు, మెప్మా మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఎల్లమ్మ పట్నాలు

జగిత్యాలరూరల్, మే 6 (ఆంధ్ర జ్యోతి): జగిత్యాల రూరల్ మండలం లోని ధర్మారం గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ పట్నాల పండగ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మె ల్యే సంజయ్ కుమార్ ఎల్లమ్మ ఆల యంలో ఎల్లమ్మతల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఎమ్మెల్యే వెంట బుర్ర నారాయణగౌడ్, అంకంసతీష్, చిర్ర నరేష్, గిద్దెరాజు, ధనేశ్వర్‌రావు, గౌడ సంఘం నాయ కులు, భక్తులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగిస్తున్న దుకాణదారులకు జరిమానా

కోరుట్ల, మే 6 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ నేతృ త్వంలో దుకాణాలపై దాడులు నిర్వ హించారు. సింగిల్ ప్లాస్టిక్ వినియో గిస్తున్న దుకాణాదారులకు రూ.4 వేలు జరిమానా విధించారు. సింగిల్ ప్లాస్టిక్ పూర్తిస్థాయిలో నిషే ధించాలని బట్ట సంచులు వినియో గించాలని సూచించారు. ట్రేడ్ లైసె న్సులు లేక పోతే భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. వ్యాపార కార్యకలాపా ల్లో వెలువడే తడి, పొడి చెత్తను వేరు చేసి దుకాణాల వద్దకు వచ్చే ట్రాక్టర్ల లోనే వేయాలన్నారు. లేకపోతే జరి మానా విధిస్తామన్నారు. కార్యక్రమం లో శాని టరీ ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మహేశ్ ఉన్నారు.

'పంట నష్టపరిహారం అందజేయాలి'

జగిత్యాల, మే 6 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇటీవల ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులు, వడగళ్లతో కూడిన అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందజేయాలని భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు, రైతు సంఘ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఏవో హకీంను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువు నాయకులు మాట్లాడారు. రైతుల ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వరి ధాన్యం కొనుగోలు బస్తాల తరలింపు వెను వెంటనే పూర్తి చేయాలని కోరారు. జిల్లా రైతాంగం ఎదుర్కొం టున్న అనేక ఇబ్బందుల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరముందన్నారు. జిల్లాలో ఇటీవల నష్టపోయిన వరి ఎకరానికి రూ.40 వేలు, మామిడికి రూ.50 వేలు, నువ్వులకు రూ. 20వేలు, సజ్జలకు రూ.20వేలు అందజేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్, రైతు సంఘ నాయకులు చేపూరి భాస్కర్, మాదిరెడ్డి రాజారెడ్డి, రాగుల లింగారెడ్డి, కాసిడి లక్ష్మారెడ్డి, కాసారం భూమారెడ్డి, రాజేందర్ రెడ్డి, నోముల నరసింహారెడ్డి, ముద్దం గంగారెడ్డి, బుస మల్లేశ్, గడ్డం విజయ్ కుమార్, చంద్రశేఖర్, ప్రభాకర్, రవీందర్, అనిల్, ఆకుల గంగారెడ్డి, చల్ల సురేందర్, మల్లికార్జున్, మహిత్ కుమార్, కట్ట రవి, రాజలింగం తదితరులు ఉన్నారు.



కలెక్టరేట్ ఏవో హకీంకు వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నేతలు

'పారదర్శకంగా ఇందిరమ్మ లబ్ధిదారుల గుర్తింపు'



మాట్లాడుతున్న కలెక్టర్ సత్య ప్రసాద్

జగిత్యాల, మే 6 (ఆంధ్రజ్యోతి): పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించాలని కలెక్టర్ సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గృహ నిర్మాణ శాఖ, ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. చొప్పదండి, వేములవాడ, కోరుట్ల, ధర్మపురి, జగిత్యాల అసెంబ్లీ నియోజక వర్గంలో గల మండలాల యందు గ్రామాల వారిగా ఇందిరమ్మ గృహంలో అర్హత కలిగిన దరఖాస్తు దారులను గుర్తించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు సూచించిన అర్హులైన దరఖాస్తులు దారులను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి, కోరుట్ల ఆర్‌డీఓలు శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, హౌజింగ్ డీఈ వాసం ప్రసాద్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

'హామీల అమలులో ప్రభుత్వం విఫలం'

జగిత్యాల అర్బన్, మే 6 (ఆంధ్రజ్యోతి): హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత విమర్శించారు. ఎన్నికల హామీలు నెరవేర్చడానికి నిధులు లేనప్పుడు అందాల పోటీలకు నిధులు ఎలా వచ్చాయని ఆమె ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అందాల పోటీలు పల్లెల్లో ప్రజల కడుపులు నింపుతాయా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఉద్యోగ సంఘాలతో మాట్లాడిన తీరు అతని దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. కేసీఆర్ పాలనలో సర్పంచులకు మంచి గౌరవంతో పాటు నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి పాటుపడ్డారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు దాటుతున్నా ఇంకా పెండింగ్ బిల్లులు చెల్లించడం లేదని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత విమర్శించారు. ఇప్పటికైనా హామీలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, మహేష్, తుమ్మ గంగాధర్, రెవెందర్ నాయక్, ప్రవీణ్ గౌడ్, వొల్లెం మల్లేశం, తదితరుతులు పాల్గొన్నారు.

కన్నతల్లి కర్కశత్వం

- ప్రియుడితో కలిసి 15 రోజులుగా కుమారుడిపై దాడి
- చికిత్స పొందుతూ బాలుడి మృతి


అరుష్(ఫైల్)

సిరిసిల్ల క్రైం, మే 6(ఆంధ్రజ్యోతి): కన్నతల్లి, ఆమె ప్రియుడి కర్క శత్వానికి ఐదేళ్ల బాలుడు ప్రాణాలు కోల్పోయిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. సిరిసిల్ల పట్టణంలోని వెంకంపేటకు చెందిన మంగళారపు అరుష్(5) అనే బాలుడు తల్లి, ఆమె ప్రియుడు కొట్టిన దెబ్బలకు స్పృహతప్పి పడిపోగా చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సిరిసిల్ల పట్టణంలోని సుభాష్ నగర్‌కు చెందిన మంగళారపు మాధవి, అరుణ్‌కుమార్‌లకు అరుష్(5), ఎనిమిదేళ్ల కూతురు ఉన్నారు. మాధవి భర్త అరుణ్‌కుమార్ పవర్‌లూం కార్మికుడిగా పనిచేస్తూ నాలుగేళ్ల క్రితం కిడ్నీలు ఫెయిలై మృతిచెందాడు. బీడీ కార్మికురాలిగా పనిచేసే మాధవి కొంత కాలంగా ఓ మెడికల్ షాప్‌లో సేల్స్ ఉమెన్‌గా పనిచేస్తోంది. నాలుగు నెలల క్రితం అదే మెడికల్ షాప్‌లో పనిచేసే సిరిసిల్ల పట్టణంలోని పద్మనగర్‌లో ఉంటున్న సామాల బాలకిషన్‌తో పరిచయం ఏర్పడింది. ఇటీవలనే ఇద్దరు పిల్లలతో కలిసి మాధవి సిరిసిల్ల పట్టణంలోని వెంకంపేటలోని అద్దె ఇంట్లోకి మకాం మార్చింది. తల్లి మాధవి, ఆమె ప్రియుడు బాలకిషన్‌లు 15 రోజులుగా కుమారుడు అరుష్(5)పై దాడిచేసి కొడుతున్నారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి బాలుడు అరుష్ తలకు గాయమై స్పృహ తప్పి పడిపోయాడు. దీంతో తల్లి, ఆమె ప్రియుడు ఇద్దరు కలిసి స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించినప్పటికీ బాలుడు స్పృహలోకి రాకపోవడంతో పరిస్థితి విషమించిందని వైద్యులు తెలుపడంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించారు. మంగళవారం చికిత్స పొందుతూ బాలుడు మృతిచెందాడు. బాలుడి తాత లక్ష్మీనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తు న్నట్లు టౌన్ సీఐ కె. కృష్ణ తెలిపారు.

గంజాయి కేసులో యువకుడి అరెస్ట్


నిందితుడి అరెస్ట్ చూపుతున్న ఎస్పీ మహేశ్ బి గితె

సిరిసిల్ల క్రైం, మే 6 (ఆంధ్రజ్యోతి): గంజాయి కేసుల్లో పరారీలో ఉన్న సిరిసిల్ల పట్టణానికి చెందిన మహ్మద్ అహ్మద్(23) అనే యువకుడిని అరెస్ట్ చేశామని ఎస్పీ మహేశ్ బి. గితె తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సిరిసిల్లకు చెందిన అహ్మద్‌పై 15 గంజాయి కేసులు నమోదయ్యాయని, 5 కేసుల్లో పరారీలో ఉన్నాడన్నారు. జిల్లాలోని సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట, తంగళ్లపల్లి, బోయిన్‌పల్లి, చందుర్తి పోలీస్ స్టేషన్లలో నమోదైన 15కేసుల్లో సిరిసిల్ల టౌన్‌లో 4, చందుర్తిలో 1 కేసులో పరారీలో ఉన్నాడన్నారు. దీంతో అహ్మద్ సిరిసిల్ల పట్టణంలోని ఎల్లమ్మ చౌరస్తా వద్ద ఉన్నట్లు తెలుసుకున్న టౌన్ సీఐ కె. కృష్ణ వెళ్లి అరెస్ట్‌చేసి విచారణ అనంతరం రిమాండ్‌కు తరలించారన్నారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామన్నారు. గంజాయి అరికట్టడానికి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. గంజాయిరహిత జిల్లాగా మార్చడానికి పోలీసులు వినూత్న కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. జిల్లాలో గంజాయి విక్రయించినా, సాగుచేసినా, అక్రమ రవాణా చేసినా 8712656392కు సమాచారం ఇవ్వాలన్నారు.

ఇసుక డంపు స్వాధీనం

గంగాధర, మే 6 (ఆంధ్రజ్యోతి) : గంగాధర మండలం ఆచంపల్లిలో 12 ట్రాక్టర్ల ఇసుక డంపులను గుర్తించినట్లు ఇన్‌చార్జి ఎస్సై స్వాతి తెలిపారు. గ్రామంలో అక్రమంగా ఇసుక డంపు చేసినట్లు సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా 12 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను గుర్తించినట్లు ఆమె తెలిపారు. తహసీల్దార్‌కు అప్పగించినట్లు తెలిపారు.

అరచేతిలో ఆర్టీసీ సేవలు



ఆర్టీసీ ఆధ్వర్యంలో రూపొందించిన క్యూఆర్‌కోడ్ కీచైన్‌లు

క్యూ ఆర్ కోడ్ స్కాన్‌తో అందుబాటులోకి

భగత్‌నగర్, మే 6 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రయాణికులకు చేరువయ్యేందుకు పలు సేవలను అందుబాటులోకి తీసుకు వస్తున్నది. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి యాప్‌ల ద్వారా ప్రయాణికులు ఈ సేవలు పొందవచ్చు.

కొత్త తరహాలో..

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక క్యూఆర్ కోడ్ రూపొందించింది. ఈ కోడ్‌ను స్కాన్ చేస్తే పలు రకాల యాప్‌ల ద్వారా ఆర్టీసీ సేవలు వినియోగించుకోవచ్చు. ఆన్‌లైన్ బస్ బుకింగ్, టికెట్ బుకింగ్, గమ్యం, ఇన్‌స్టాగ్రాం, ఎక్స్ యూట్యూబ్, ఫేస్‌బుక్, వాట్సాప్ యాప్‌లు ఉంటాయి. గమ్యం, ఆన్‌లైన్ బుకింగ్‌కు ఆండ్రాయిడ్, ఐవోఎస్ వినియోగదారులకు ఉపయోగపడేలా వేర్వేరు యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. మెయిల్ ఐడీ, పాస్‌వర్డ్ సాయంతో ప్రయాణికుల వివరాలు పొందుపరిస్తే ఆర్టీసీ సేవలు వినియోగించుకోవచ్చు.

సేవల వివరాలు...

మనం ప్రయాణించాల్సిన బస్సు ఎక్కడుందో, మన వాళ్ల వస్తున్న బస్సు ఎక్కడి వరకు వచ్చిందో, ఎంత సమయం పట్టవచ్చు, గమ్యస్థానం ఎంత సేపటిలో చేరుతారో గమ్యం యాప్ ద్వారా తెలుసు కోవచ్చు. రాష్ట్రంలో నడుస్తున్న బస్సుల వివరాలు, సమాచారాన్ని సైతం అందుబాటులో ఉంచారు. సలహాలు సూచనలే కాకుండా ఆన్‌లైన్‌లో మనకు కావాల్సిన చోటుకి టికెట్స్ రిజర్వు చేసుకునే సదుపాయం అందుబాటులో ఉన్నది. ఆర్టీసీ సేవలపై ఎలాంటి ఫిర్యాదులున్నా ఇన్‌స్టాగ్రాం, ఫేస్ బుక్, ఎక్స్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. వివాహాది శుభకార్యాలతో పాటు విహార యాత్రలకు బస్సులను రాయితీ విధానంలో యాప్‌ల ద్వారా తక్కువ ధరకే బుక్ చేసుకునే సదుపాయం అందుబాటులో ఉన్నది.

ఆర్టీసీని ఆదరించండి
బి రాజు, రీజనల్ మేనేజర్



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలు ప్రయాణీకులకు మరింత చేరువయ్యే విధంగా క్యూఆర్ కోడ్ రూపకల్పన చేసింది. ప్రయాణీకులు కీ చైన్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే ఆర్టీసీ సమాచారం అందుబాటులోకి వస్తుంది. యాప్‌ల ద్వారా అందిస్తున్న ఆర్టీసీ సేవలను ప్రయాణీకులు వినియోగించుకుని ఆర్టీసీ ఆదరించాలి.

కీ చైన్‌ల ద్వారా ప్రచారం...

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్‌లు ముద్రించిన కీ చైన్‌లను తయారు చేసింది. కీ చైన్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే ఆర్టీసీ సేవలన్నీ అందుబాటులోకి వస్తాయి. కీచైన్‌లను ప్రయాణీకులకు వివిధ రూపాల్లో అందించేందుకు ఆర్టీసీ ఏర్పాట్లు చేస్తోంది.

ఐదుగురిపై అదనపు కట్నం కేసు

జమ్మికుంట రూరల్, మే 6 (ఆంధ్రజ్యోతి): అదనపు వరకట్నం కోసం అత్తింటి వారు వేదిస్తున్నారని బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం ఐదుగురిపై కేసు నమోదు చేశారు. పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. జమ్మికుంట మండలం పాపక్కపల్లి గ్రామానికి చెందిన గాజనేని రవళికి ఇల్లందకుంట మండలం రాచపల్లికి చెందిన ఉమ్మనవేణి మహేష్‌కు గత ఏడాది ఫిబ్రవరి 11న పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. ఐదు లక్షల నగదు, తొమ్మిది తులాల బంగారం, ఇతర పెట్టుపోతలతో ఘణంగా పెళ్లి జరిపించారు. రెండు నెలలు బాగానే ఉన్న మహేష్ తరుచూ మద్యం సేవిస్తూ అదనపు కట్నం కోసం వేధించడం మొదలు పెట్టాడు. భర్తతో పాటు అత్త ప్రమీల, మామ మల్లయ్య, ఆడపడుచు మౌనిక, ఆమె భర్త మల్లేష్ సైతం వేధిస్తున్నారని భాదితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు.

రియల్ ఎస్టేట్ పేరుతో రూ.93లక్షల మోసం

● పోలీసులను ఆశ్రయించిన బాధిత మహిళ ● కేసు నమోదు

జమ్మికుంట, మే 6 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట పట్టణంలో రియల్ ఎస్టేట్ పేరుతో ఓ మహిళ వద్ద రూ.93లక్షలు తీసుకు ని మోసం చేసిన ఓ వ్యక్తిపై మంగళవారం పోలీసులు కేసు నమోదు చేశారు. జమ్మి కుంటకు చెందిన పోనగంటి కావ్యకు అదే జమ్మికుంటకు చెందిన మ్యానకొండ సాయి కిరణ్ రియల్ ఎస్టేట్ వ్యాపారిగా పరిచయం అయ్యాడు. తక్కువ ధరకు ప్లాట్లు, భూమి ఇప్పిస్తానని చెప్పి విడుతల వారీగా రూ.93 లక్షలు తీసుకున్నాడు. ప్లాట్, భూమి ఎక్కడ అని అడిగితే ఇన్ని రోజులు దాటవేసుకుంటూ వచ్చాడు. లాభం లేదని గ్రహించిన సదరు మహిళ గట్టిగా నిలదీయడంతో నీ అంతు చూస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. మోసపోయానని గ్రహించిన బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు.

అగ్ని ప్రమాదంలో వరి ధాన్యం దగ్ధం

మంథనిరూరల్, మే 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆరెంద గ్రామంలో మంగళవారం సాయంత్రం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో ఆరెపల్లి సాంబయ్య అనే రైతుకు చెందిన వరి పంట కుప్ప దగ్ధమైంది. మూడున్నర ఎకరాల్లో సాంబయ్య మేల్, ఫిమేల్ సాగు చేశాడు. చేతికి వచ్చిన పంటను కోసి కల్లంలో కుప్ప వేయగా మంటలు అంటుకున్నాయి. విషయాన్ని మంథని ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఫైర్ ఆఫీసర్ శివశంకర్ ఆధ్వర్యంలో సిబ్బంది మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా అప్ప టికే పంట దగ్ధమైంది. సుమారు రూ.5 లక్షల వరకు పంట నష్టం జరినట్లు అంచనా వేస్తున్నారు.

కాల్వశ్రీరాంపూర్ : మండలంలోని హుస్సేన్‌మియా వాగు పరివాహక ప్రాంతంలోని పొలంలో గుర్తు తెలియని వ్యక్తులు వరి కొయ్యలకు నిప్పు అంటించారు. దీంతో రైతు జంగా రాజయ్యకు చెంది న ఎకరం 10గుంటల బాస్మతి వరికుప్ప, కొరకండ్ల శ్రీనివాస్‌రెడ్డికి చెందిన 28గుంటల బాస్మతి వరికుప్ప కాలి బూడిదైంది. వరి కొయ్యకాలు కాలబెట్టడం వలన పక్కనే ఉన్న వరి పొలానికి మంటలు అంటు కోవడంతో చుట్టుపక్కల రైతులు ఆర్పివేశారు.


ఆరెందలో మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

మండల కేంద్రంలో హుస్సేన్‌మియావాగు పక్కన యరబాటి రాజేశ్వర్‌రావుకు చెందిన మూడు ఎక రాల ఆయిల్ పామ్ తోట అగ్నికి ఆహుతైంది. మంగ ళవారం గుర్తుతెలియని రైతులు కోసిన వరిపొలం కొయ్యకాలు తగలబెట్టడంతో మంటలు వ్యాపించి ఆయిల్‌పామ్ తోటతోపాటు డ్రిప్పు కూడా కాలి పోయింది. రూ. 40వేల నష్టం జరిగింది.

రైలు ఢీకొని వృద్ధురాలి దుర్మరణం

ఓదెల, మే 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొలనూర్ రైల్వేస్టేషన్ గేటు సమీపంలో మంగళవారం రైలు ఢీకొని ఇదే గ్రామానికి చెందిన కాంతాల లక్ష్మి (70) అనే వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందింది. సుల్తానాబాద్ మండలం తొగర్రాయిలో ఉన్న బంధువుల ఇంటికి బస్సులో వెళ్లేందుకు రైల్వేలైన్ దాటుతోంది. ఈ క్రమంలో రైలు ఢీకొనడంతో లక్ష్మి మృతిచెందింది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రామగుండం జీఆర్‌పి. హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు.

కాట్రపల్లిలో ఎలుగుబంటి సంచారం

హుజురాబాద్ రూరల్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాట్రపల్లి గ్రామంలో ఎలుబంటి సంచారంతో గ్రామస్తులు భయందోళనకు గురవుతున్నారు. గ్రామ శివారులోని కుందేళ్ల గుట్ట సమీపంలో ఎలుగుబంటి పిల్లలతో సంచరిస్తూ మంగళవారం గ్రామస్తులకు కంటపడటంతో వారు వెంటనే పరుగులు పెట్టారు. ఎలుగుబంటి సంచరిస్తుండటంతో గ్రామస్తులు కంటిమీద కునుకు లేకుండా పోతోంది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఎలుగుబంటి సమస్యను పరిష్కరించాలని మాజీ సర్పంచ్ తొగరు భిక్షపతి, బిట్ల శ్రీకాంత్, గ్రామస్తులు కోరుతున్నారు.

పాతకక్షలతో దాడి

జగిత్యాలరూరల్, మే 6 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల రూరల్ మండలం గుట్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బాల ముకుందంపై పాతకక్షలు మనసులో పెట్టుకొని అదే గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ముద్దసాని గంగాధర్ కర్రతో దాడిచేసి గాయపరిచినట్లు జగిత్యాల రూరల్ ఎస్సై సదాకర్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. బాలముకుందంకు, ముద్దసాని గంగాధర్‌లకు గత కొన్ని రోజులుగా గ్రామ అభివృద్ధితో పాటుగా గ్రామ కంఠం, రోడ్డునిర్మాణాలకు సంబంధించి ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. దీంతో బాలముకుందంపై కోపం పెంచుకున్న ముద్దసాని గంగాదర్ మంగళవారం ఉదయం సమయంలో గ్రామ పంచాయితీవద్ద ఉన్న బాలముకుందంపై వెనుకవైపు నుంచి కర్రతో దాడిచేసి గాయపర్చాడు. తీవ్రగాయాలైన బాల ముకుందంను జగిత్యాల ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. వెనుకవైపు వెన్నుబాగం లోపల బలమైన గాయాలు కాగా చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఆస్పత్రిలో బాలముకుందంను పరామర్శించారు. కారణాలను తెలుసుకున్నారు.

తాళం వేసి ఉన్న ఇళ్లలో చోరీలు

మెట్‌పల్లి రూరల్, మే 6 (ఆంధ్రజ్యోతి) : మెట్‌పల్లి రూరల్ మండలంలోని వెల్లుల్ల, రామచంద్రంపేట గ్రామాల్లో తాళం వేసి ఉన్న నాలుగు ఇళ్లలో సోమవారం రాత్రి చోరీలు జరిగాయి. మంగళవారం ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రామచంద్రంపేటలోని అల్లిక సంజన అనే వివాహిత నెల రోజుల క్రితం తల్లిగారి ఇంటికి వెళ్లింది. ఇంటి తాళాలు పగులగొట్టి ఉండడంతో మంగళవారం ఉదయం పక్కింటి వారు ఫోన్ ద్వారా ఆమెకు సమాచారం అందించారు. ఇంటికి వచ్చి చూసేసరికి రూ.4వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. గ్రామంలోని పుల్లూరి గంగమణి ఇంటికి తాళం వేసి నాలుగు రోజుల క్రితం తల్లిగారింటికి వెళ్లింది. ఇంటి తాళం పగలగొట్టి ఉండడంతో సమాచారం అందుకొని వచ్చి చూసేసరికి ఇంట్లోని రూ.10వేలు ఎత్తికెళ్లినట్లు గుర్తించారు. వెల్లుల్ల గ్రామానికి చెందిన బొడ్డు లింగాధర్, పెండం నరేందర్ కుటుంబ సభ్యులతో కలిసి నాలుగు రోజుల క్రితం తిరుపతి టూర్ వెళ్లారు. వారి ఇంటికి వేసిన తాళాలు పగులగొట్టి ఉండేసరికి పక్కింటి వారు సమాచారం అందించారు. బాధితుల బంధువులు చూసేసరికి పెండం నరేందర్ ఇంట్లో రూ.10వేల నగదు చోరీ అయినట్లు గుర్తించారు. సీఐ అనిల్‌కుమార్, ఎస్సై కిరణ్‌కుమార్‌లు చోరీలు జరిగిన ఇళ్లను పరిశీలించి క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో ఆధారాలు సేకరించారు. బాధితుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వేములవాడ : వేములవాడ పట్టణంలోని మార్కండేయనగర్‌లోని తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం జరిగింది. స్థానికంగా ఫిజియోథెరపిస్టుగా పనిచేస్తున్న తాటికొండ సంతోష్ కుటుంబ సభ్యులతో కలిసి ఐదు రోజుల క్రితం విహారయాత్రకు వెళ్లారు. మంగళవారం తిరిగి వచ్చేసరికి తాళం పగలగొట్టి ఉండడాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీం సభ్యులు వేలిముద్రలను సేకరించారు. సుమారు 25 వేల నగదు, 10 గ్రాముల బంగారు ఆభరణాలు అపహరణకు గురయ్యాయని బాధితులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపారు.

అభివృద్ధి పేరుతో రాజన్న ఆలయాన్ని మూసివేయడం సరికాదు

వేములవాడ, మే 6 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని అభివృద్ధి పేరిట జూన్ నెల నుంచి మూసివేయాలని అధికారులు నిర్ణయించడం సరికాదని వేములవాడకు చెందిన పలువురు పేర్కొన్నారు. అభివృద్ధి పనుల నిమిత్తం దేవస్థానాన్ని జూన్ 15 నుంచి మూసివేస్తారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో మంగళవారం పద్మశాలి సంఘం భవనంలో వివిధ వర్గాలకు చెందిన పలువురు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాజన్న రక్షణ సమితి ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. అభివృద్ధి పేరిట దేవాలయాన్ని మూసివేయాలన్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఈ నెల 14వ తేదీన వేములవాడ బంద్ పాటించాలని నిర్ణయించారు. అభివృద్ధి, విస్తరణ కార్యక్రమాలకు తాము వ్యతిరేకం కాదని, అయితే అభివృద్ధి పేరుతో ఆలయాన్ని మూసివేస్తాం అంటే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. చారిత్రక ప్రాశస్త్యం ఉన్న అనుబంధ ఆలయాలను తొలగించినా ఊరుకొనేది లేదన్నారు. రాజన్న ఆలయం ఆగమశాస్త్రం ప్రకారం లేదని అధికారులు చెబుతున్నారని, ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయ ఆవరణలో దర్గా ఉండవచ్చా అని ప్రశ్నించారు. కేవలం 76 కోట్ల రూపాయలతో మాత్రమే పనులు పూర్తవుతాయా అని ప్రశ్నించారు. అభివృద్ధి కోసం రాజన్న ఆలయాన్ని మూసివేస్తారని ప్రచారం జరగడంతో స్థానికులతో పాటు భక్తులు కూడా తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఉజ్జయిని, కాశీ, అయోధ్య లాంటి ఆలయాలు మూసి వేయకుండానే అభివృద్ధి చేశారన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ప్రతాప రామకృష్ణ

ఇదిలా ఉండగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సమావేశంలో పాల్గొన్న వారిని ఉద్దేశిస్తూ ఫోన్‌లో మాట్లాడారు. ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెబుతున్నాడని, ఇట్లాంటి పరిస్థితుల్లో అభివృద్ధి పేరిట ఆలయాన్ని మూసివేయడం సరైనది కాదని అన్నారు. వేములవాడ రాజ న్న రక్షణ సమితి చేసే ప్రతి కార్యక్రమానికి అండగా ఉంటానని బండి సంజయ్ కుమార్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయ కుడు ప్రతాప రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, కుమ్మరి శంకర్, సంటి అంజిబాబు, రేగుల మల్లికార్జున్, గోపు బాలరాజు, మోటూరి మధుసూదన్, పిన్నింటి హనుమాన్లు, కటకం శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేంద్రం మావోయిస్టులతో శాంతిచర్చలు జరపాలి

- ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి



సిరిసిల్లలో సీపీఐ పట్టణ మహాసభలో మాట్లాడుతున్న చాడ వెంకట్‌రెడ్డి

సిరిసిల్ల రూరల్, మే 6 (ఆంధ్రజ్యోతి): మావోయిస్టుల కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని సుభాష్‌నగర్‌లోని సీపీఐ కార్మిక భవనంలో మంగళవారం పట్టణ మహాసభలను సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, పట్టణ కార్యదర్శి పంతం రవిల ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ జెండాను సీనియర్ మహిళా నాయకురాలు సుంకరపెల్లి శాంతాబాయ్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలకు ముఖ్యఅతిథిగా జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీఎంలో పని చేసిన ఏలిగేటి రాజశేఖర్, షకీల్‌తోపాటు ఎనిమిది మంది నాయకులు చాడ వెంకట్‌రెడ్డి సమక్షంలో సీపీఐలో చేరగా వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చాడ మాట్లాడుతూ ఈ నెల 20న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు, సీపీఐ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ ఎర్రజెండా కార్మికుల పోరాటాలు, ఆవేదన కష్టాల నుంచి పుట్టిన జెండా ఎర్ర జెండా అన్నారు. 1925లో పరిపాలన వలసవాదులైన నైజాం పాలకుల చేతిలో ఉండేదని, అప్పుడు ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ హక్కులు ఏమీలేవన్నారు. ఆనాటి దుస్థితి నుంచి తెలంగాణలో రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ముగ్దూం మొయిన్, తెలంగాణ సాయుధ పోరాటం చేసి నైజాం పాలకులను గద్దెదించిన చరిత్ర అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం లేకపోతే నైజాం గద్దె దిగేవాడే కాదని ఇది ముమ్మాటికీ వాస్తవం అని అన్నారు. అలాంటి పోరాటంలో సిరిసిల్ల ప్రాంతానికి చెందిన బద్దం ఎల్లారెడ్డి ఉండడం గర్వకారణం అన్నారు. ఇప్పటికీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆగడాలని పెంచి పోషిస్తూ హిందూ దేశమని ముద్ర వేయడానికి ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు. భారతదేశంలో విభిన్న మతాలు సంస్కృతులు సంప్రదాయాలు, భాషలు భావాలు నిలయంగా ఉన్న దేశం అన్నారు. కార్మికులు పోరాటం చేసి 44 చట్టాలను సాధించుకుంటే కార్మికులు సమ్మె చేసే హక్కును హరిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని మండిపడ్డారు. రైతు రుణమాఫీ పూర్తిగా కాలేదని, అంగన్‌వాడీలకు, ఆశాలకు, మధ్యాహ్నం భోజనం కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిపై కార్మిక సంఘాలు పోరాటం చేయడానికి సన్నద్ధం కావాలని పిలుపు నిచ్చారు. మహాసభల్లో సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వేణు, పట్టణ కార్యదర్శి పంతం రవి, కార్యవర్గ సభ్యులు కడారి రాములు, మీసం లక్ష్మణ్, అనసూర్య, కుర్ర రాకేష్, కేవి అనసూయ, అజ్జ వేణు పాల్గొన్నారు

ఆస్తిలో వాటా కోసం ఆందోళన


జఫరోద్దీన్‌ను ఆస్పత్రికి తీసుకెళ్తున్న మున్సిపల్ సిబ్బంది

జగిత్యాల అర్బన్, మే 6 (ఆంధ్రజ్యోతి): అత్తగారి పేరు మీద ఉన్న ఆస్తిని తన మామ ముగ్గురు కూతుళ్లు ఉండగా రెండో కూతురు పేరున రిజిస్ట్రేషన్ చేశారని జగిత్యాల మున్సిపల్‌లో ఆందోళనకు దిగిన ఓ యువకుడు తలను బీరువాకేసి కొట్టుకోవడంతో స్పృహ కోల్పోయాడు. వివరాలలోకి వెళితే..జగిత్యాలకు చెందిన అప్సరీ బేగం అహ్మద్‌ఖాన్ దంపతులకు ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. అప్సరీ బేగం మరణించగా ఆమె భర్త అహ్మద్‌ఖాన్ తన భార్య పేరుపై ఉన్న ఆస్తిని రెండో కూతురుకు రిజిస్ట్రేషన్ చేశాడు. దీనిపై అహ్మద్‌ఖాన్ అల్లుడు జఫరోద్దీన్ మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఆందోళన చేపట్టాడు. తలను బీరువాకు కొట్టుకోవడంతో స్పృహ తప్పి పడిపోయాడు. అక్కడే ఉన్న మున్సిపల్ సిబ్బంది వెంటనే జఫరోద్దీన్‌ను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు.

నెలలోపే మహిళా కమిషన్ ఫిర్యాదుల పరిష్కారం

● రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద


కొండగట్టులో పూజలు నిర్వహిస్తున్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శారద దంపతులు

మల్యాల, మే 6(ఆంధ్రజ్యోతి): మహిళా కమిషన్‌కు వచ్చే ఫిర్యాదులను నెల రోజులలోపే పరిష్కారం చేసే దిశగా ముందుకు వెళ్తున్నట్లు రాష్ట్ర మహిళా కమిషన్ చైరపర్సన్ నేరెళ్ల శారద తెలిపారు. మంగళవారం కొండగట్టు అంజనేయ స్వామిని కుటుంబసమేతంగా దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గతంలో కన్న ఇప్పుడు కమిషన్‌కు ఫిర్యాదులు పెరిగిపోయాయని వాటికి కౌన్సెలింగ్ ఇస్తూ పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. సహజీవనం ఫిర్యాదులు అనేకం వస్తున్నాయన్నారు. ఆకర్షణ, ప్రేమ తదితర కారణాలతో సహజీవనం చేయడం సమాజానికి, వ్యక్తిగతంగా మంచిది కాదన్నారు. ఇటీవల మగవాళ్ల వైపు నుంచి కూడా ఫిర్యాదులు వస్తుండడంతో వాటికి కూడా కౌన్సెలింగ్ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. కమిషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో కౌన్సెలింగ్ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, త్వరలోనే ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు నేరెళ్ల శారద పేర్కొన్నారు.

కొండగట్టు ఆలయ అభివృద్ధిపై చర్చిస్తాం

కొండగట్టు ఆలయం అభివృద్ధిపై స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి చర్చించనున్నట్లు నేరెళ్ల శారద అన్నారు. కొండగట్టు ఆలయ అభివృద్ధి, వసతి తదితర సౌకర్యాల కోసం ప్రభుత్వం తరుపున కృషి చేస్తామని తెలిపారు. టీటీడీ వంద గదుల నిర్మాణంపై ఏపీ డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళతామని శారద పేర్కొన్నారు.

భూసేకరణ పనులు
వేగంగా చేయాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- 80 అడుగుల మేరకు రోడ్డు వెడల్పు
- ఆందోళనకు దిగిన నిర్వాసితులు


వేములవాడలో భూ సేకరణ సర్వే పరిశీలిస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

వేములవాడ, మే 6 (ఆంధ్రజ్యోతి): వేములవాడ పట్టణంలోని మూల వాగు నుంచి రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ కోసం భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ పట్టణంలోని రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో రోడ్డు విస్తరణకు సంబంధించిన భూసేకరణ పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో ప్రధాన రోడ్డు వెడల్పునకు 50ఏళ్లుగా ఆటంకాలు ఎదురవుతున్నాయని, అభివృద్ధి పనులను అడ్డుకోవడం సరికాదని, ఈసారి ఖచ్చితంగా 80 ఫీట్ల మేరకు రోడ్డును విస్తరించి తీరుతామని కలెక్టర్ స్పష్టం చేశారు. రోడ్డు వెడల్పులో నష్టపోయే ఇళ్ల యజమానులకు నష్టపరిహారం చెల్లించేందుకు 47కోట్ల 80 లక్షల రూపాయలు కలెక్టర్ ఖాతాలో జమ అయ్యాయని తెలిపారు. రోడ్డు వెడల్పు నిర్వాసితులందరికీ ప్రభుత్వం నష్టపరిహారం అందజేస్తుందని, నష్టపరిహారం కింద గజానికి 30వేల రూపాయలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు.

80 ఫీట్ల మేరకు రోడ్డును విస్తరించేందుకు రోడ్డుకు మార్కింగ్ జరుగుతోందని, ఈమేరకు 315 ఇళ్లలో 257 ఇళ్లకు సంబంధించిన సర్వేను ఇంజనీరింగ్ అధికారులతో కూడిన నాలుగు బృందాలు పూర్తిచేశాయని, మిగతా సర్వే వేగంగా పూర్తి చేయాలని, విధుల్లో అలసత్వం వహించిన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణ చట్టం 2013 సెక్షన్ 12 ప్రకారం భూసేకరణ నిమిత్తం సర్వే చేసే పూర్తి అధికారాలు తమకు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. చట్టంపై అధికారులు అవగాహన పెంచుకొని వారంలో మొత్తం భూ సేకరణ సర్వే పొరపాట్లు జరగకుండా పూర్తిచేసి ప్రతిపాదనలు అందిస్తే వెంటనే అవార్డులు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధాబాయి, మున్సిపల్, ఆర్అండ్‌బీ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. రోడ్డు వెడల్పునకు సంబంధించిన సర్వే నిర్వహించకుండా హైకోర్టు స్టే మంజూరు చేసిందంటూ పలువురు ఇళ్ల యజమానులు అధికారులను అడ్డుకున్నారు. అయితే హైకోర్టు కేవలం నాలుగు ఇళ్లకు సంబంధించి మాత్రమే ఆదేశాలు జారీ చేసిందని, మిగతా ఇళ్లకు సంబంధించిన సర్వేను పూర్తిచేస్తామని అధికారులు స్పష్టం చేశారు. దీంతో రోడ్ల వెడల్పులో ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితులు ఆందోళనకు దిగారు.


రాజన్న ఆలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఇళ్ల యజమానులు

మదర్ ఆఫ్ గేమ్స్.. అథ్లెటిక్స్

రన్, త్రో, జంప్, వాక్‌ల కలయిక

నేడు వరల్డ్ అథ్లెటిక్స్ డే









కరీంనగర్ స్పోర్ట్స్, మే 6 (ఆంధ్రజ్యోతి): అథ్లెటిక్స్‌ను మదర్ ఆఫ్ గేమ్స్ అని కూడా పిలుస్తారు. వ్యక్తిలోని శక్తి సామర్థ్యాలను అంచనా వేసేందుకు ఇందులోని అంశాలు వేదికగా నిలుస్తాయి. ఒలింపిక్స్‌లో అథ్లెటిక్స్‌కు ప్రత్యేక గుర్తింపు. అథ్లెటిక్స్‌లోని రన్, త్రో, వాక్, జంప్ వంటి ఆటలు వ్యక్తి ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడతాయి. మనిషి ఆరోగ్యంగా ఉంటే ప్రపంచం ఆరోగ్యంగా ఉంటుందనే నానుడిని నిజం చేయాలని 1996లో తొలిసారిగా ప్రపంచ అథ్లెటిక్స్ డేను ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ ప్రారంభించింది.

చిన్నాపెద్ద వయోభేదం లేకుండా సర్వ మానవాళి ఆరోగ్యంగా ఉండాలనేది ప్రపంచ అథ్లెటిక్స్ డే ప్రధాన లక్ష్యం. అథ్లెటిక్స్ ఫర్ ఏ బెటర్ వరల్డ్ అనేది ఐఏఏఎఫ్ ప్రధాన నినాదం. ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులు, యువత క్రీడల్లో పాల్గొన డానికి, ఫిట్‌నెస్ ముఖ్యం. ఇందులో భాగం గా ఆరోగ్యంపై అవగాహన కల్పించడానికి ఏటా మే 7వ తేదీన ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం నిర్వహిస్తున్నారు. అథ్లెటిక్స్‌లో పాల్గొనేలా యువతను ప్రోత్సహించడం ఈ దినోత్సవం ప్రాథమిక లక్ష్యం.

అథ్లెటిక్స్‌లో రాణించాలంటే

శారీరక దారుఢ్యానికి తోడు నిర్దిష్టమైన ఎత్తు, బరువు ఉన్న విద్యార్థులు, యువత అథ్లెటిక్స్‌లో రాణిస్తారు. 12 ఏళ్ల వయస్సు నుంచి శిక్షణ మొదలుపెడితే భవిష్యత్‌లో రాణించ గలుగుతారు. శిక్షణకంటే ముందు విద్యార్థుల శరీరాకృతి, శక్తి సామర్థ్యాలను అంచనావేసి ఏ అంశానికి సరిపోతారన్నది గుర్తించాలి. ఇందుకు కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యాయుల సహకారం తీసుకోవాలి. దృఢమైన శరీరం గలవారు స్ప్రింటర్లుగా, ఎత్తుగా ఉండి ఛాతి లోపలికి ఉన్నవారు లాంగ్ డిస్టెన్స్ రన్నర్స్‌గా, బల ప్రదర్శనలో ముందుండేవారు త్రోలో రాణిస్తారు.

అథ్లెటిక్స్‌లోని అంశాలు

పరుగు: 100, 200, 400 మీటర్ల షార్ట్ డిస్టెన్స్ రన్, 800, 1500 మీటర్ల మిడిల్ డిస్టెన్స్ రన్, 3000 మీటర్ల స్టీపుల్ చెస్ పరుగు.

త్రోస్: జావెలిన్ త్రో, షాట్‌పుట్, డిస్కస్ త్రో, హ్యామర్ త్రో.

జంప్: హైజంప్, లాంగ్ జంప్, పోల్ వాల్ట్, ట్రిపుల్ జంప్.

కంబైన్డ్ అంశాలు: ట్రైయాతలాన్, పెంటతలాన్, హెప్టాథ్లాన్, డెకథ్లాన్.

జిల్లాలో ఆదరణ

జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అథ్లెటిక్స్ ఆదరణ ఉంది. కరీంనగర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా నందెల్లి మహిపాల్, కడారి రవి వ్యవహరిస్తున్నారు. వీరి ఆధ్వర్యంలో జిల్లాలో ఏటా అథ్లెటిక్స్ పోటీలను జిల్లా, రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారు. జిల్లాలోని రుక్మాపూర్, జమ్మికుంట, హుజూరాబాద్, మేడిపల్లి, కోహెడ, హుస్నాబాద్, కరీంనగర్, శనిగరం, గంగాధర, దాచారం, చొప్పదండి, చింతకుంట, మానకొండూర్ తదితర ప్రాంతాల నుంచి ఎందరో అథ్లెటిక్‌లు వెలుగులోకి వచ్చారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతున్నారు.





వ్యాయామ ఉపాధ్యాయులుగా

గతంలో జాతీయస్థాయి అథ్లెటిక్స్‌లో ఉమ్మడి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన కడారి రవి, శ్రీనివాస్, డి.శ్రీనివాస్, హరికిషన్, కె.సమ్మయ్య, చంద్రశేఖర్, బాబు శ్రీనివాస్, బి.రాజగోపాల్ చారి, డాక్టర్ ఇజాజ్ అహ్మద్ వ్యాయామ ఉపాధ్యాయులుగా కొనసాగుతున్నారు. వీరి ఆధ్వర్యంలో నూతన క్రీడాకారులు వెలుగులోకి వస్తున్నారు.

జిల్లాలో అథ్లెటిక్స్ అభివృద్ధికి కృషి

నందెల్లి మహిపాల్, అథ్లెటిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు



జిల్లాలో అథ్లెటిక్స్‌కు విశేష ఆదరణ లభిస్తుంది. జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభచాటుతున్నారు. పలు ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారు. జిల్లాలో అథ్లెటిక్స్ అభివృద్ధికి కృషి చేస్తున్నాం. రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు భత్యాలతోపాటు క్రీడా దుస్తులను అందిస్తున్నాం. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో అథ్లెటిక్స్ శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నాం.

సింథటిక్ ట్రాక్‌ను ఏర్పాటు చేయాలి

కడారి రవి, అథ్లెటిక్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి



జిల్లాలో అథ్లెటిక్స్ నిర్వహణకు అంబేద్కర్ స్టేడియంలోని మైదానంలో సింథటిక్ ట్రాక్‌ను ఏర్పాటు చేయాలి. క్రీడా పాఠశాలలో ఏర్పాటు చేసినా దూరంగా ఉండడంతో నగర క్రీడాకారులు ఆ ట్రాక్‌పై శిక్షణ పొందేందుకు కష్టమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నా స్పాన్సర్ అవసరం ఉంది. జిల్లా అథ్లెట్స్ ఆర్మీ, రైల్వే, పోలీస్ ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారు.

కొండగట్టుకు పోటెత్తిన భక్తులు

మల్యాల, మే 6 (ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధానం మంగళవారం భక్తులతో పోటెత్తింది. వేకువజాము నుంచి సాయంత్రం వరకు భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలో అభిషేక పూజలు చేశారు. బేతాళుడు, శ్రీరాముల వారిని కూడా దర్శించుకున్నారు. ఇరవై వేలకు పైగా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్లు ఆలయ వర్గాలు పేర్కొన్నాయి. జైజంక్షన్, పార్కింగ్ ప్రాంతంలో సరైన ఏర్పాట్లు చేయక పోవడంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు.

కూలిన చలువ పందిళ్లు

కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం నుంచి కోనేరు పక్క నుంచి పాత కార్యాలయానికి వెళ్లే మార్గంలో చలువపందిళ్లు కూలి భక్తులు ఇబ్బందులు పడ్డారు. సోమవారం రాత్రి వీచిన గాలి దుమారానికి పం దిళ్లు పడిపోగా వాటి కింద పడుకున్న భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. మంగళవారం వేలాదిగా భక్తులు తరలి వస్తారని తెలిసీ కూలిన పందిళ్లను కనీసం సరిచేయించకపోవడం పట్ల భక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.


కొండగట్టు ఆలయ ఆవరణలో భక్తులు

బద్దిపోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ కల్చరల్, మే 6 (ఆంధ్రజ్యోతి): వేములవాడలోని బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. మంగళవారం తెల్లవారు జామున అమ్మవారికి మట్టి పాత్రల్లో నైవేద్యాన్ని వండుకుని నెత్తిన బోనాలతో డప్పువప్పుళ్ల మధ్య శివసత్తుల నృత్యాలతో భక్తులు ఊరేగింపుగా బద్ది పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. పట్నాలు వేసి అమ్మవారికి ఒడిబియ్యం పోశారు. అనంతరం నైవేద్యం, కల్లుసాక పెడుతూ పిల్లాపాపలు, పాడి పంటలను చల్లంగా చూడమ్మ బద్దిపోచమ్మ తల్లీ అంటూ భక్తులు వేడుకున్నారు. ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఉద్యోగులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.


బద్దిపోచమ్మ ఆలయం లోపల భక్తులు

బహుముఖ ప్రజ్ఞాశాలి స్వామి

- రచయిత, నటుడు, గాయకుడిగా రాణింపు
- సింగరేణిలో పదవీ విరమణ
- ప్రజా పాటల ప్రస్థానానికి అర్ధశతాబ్దం


పాట రికార్డింగ్‌లో కవ్వంపల్లి స్వామి

కోల్‌సిటీటౌన్, మే 6(ఆంధ్రజ్యోతి): రచయితగా, నటుడిగా, గాయకుడిగా సింగరేణి కార్మిక క్షేత్రంలో రాణిస్తున్నాడు కవ్వంపల్లి స్వామి. అర్ధశతాబ్దంగా కళారంగంలో, ఉద్యమాల్లో తన కలంతో పాటలకు ప్రాణం పోశాడు. ప్రజా నాట్యమండలి కళాకారుడిగా ప్రజల్లో, కార్మికుల్లో చెరగని ముద్ర వేసున్నాడు స్వామి.

గోదావరిఖనికి చెందిన కవ్వంపల్లి స్వామి బహుముఖ ప్రజ్ఞతో యాభైఏళ్లుగా ప్రజా కళాకారుడిగా సేవలందిస్తున్నారు. స్వగ్రామం పెద్దపల్లి జిల్లా ఎలిగేడు. స్వామి తండ్రి వెంకటయ్య సింగరేణి కార్మికుడు కావడంతో గోదావరిఖనిలోనే స్వామి విద్యాభ్యాసం సాగింది. అనంతరం సింగరేణిలో క్యాజువల్ వర్కర్‌గా విధులు నిర్వహిస్తూనే కళాకారుడిగా తన గళాన్ని వినిపించాడు. స్పెషల్ గ్రేడ్ క్లర్క్‌గా 2019లో పదవీవిరమణ చేశారు. విద్యార్థి దశ నుంచి అప్పటి కార్మిక నాయకుడు దివంగత మాదిరెడ్డి భాస్కర్‌రావు ప్రోత్సాహంతో 1973లో ప్రజా నాట్యమండలిలో చేరాడు.

1974లో విజయవాడలో జరిగిన రాష్ట్ర మహాసభలకు హాజరయ్యారు. విద్యార్థి దశ నుంచి సీపీఐ-ప్రజా సంఘాల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పదవులు నిర్వహించి ప్రస్తుతం ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ జాతీయ సమితి సభ్యుడిగా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రజా గాయక బృందంలో ప్రధాన గాయకుడు స్వామి. నాటి నుంచి నేటి వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు శిక్షణా శిబిరాలు నిర్వహించి కళాకారులను ప్రోత్సహించాడు. నాటి సినీనటులు సి.నాగభూషణం, నల్లూరి వెంకటేశ్వర్లు, కందిమళ్ల ప్రతాపరెడ్డిల నాయకత్వంలో వందేమాతం శ్రీనివాస్‌తో కలిసి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

అక్కో అక్కో అక్కా... సూడు మల్లేశా..., ఏమి రాజ్యం ఎన్నియల్లో, కూలినాలీ నాలన్నలారా, సింగరేణి కార్మికా వంటి గీతాలు స్వామి కలం, గొంతు నుంచే జాలువారినవే. కళా ప్రదర్శనల్లోనే కాకుండా క్యాసెట్లు, సిడిల్లో స్వామి పాటలు రికార్డయ్యాయి. 1978లో ఆలిండియా రేడియో కార్మికుల కార్యక్రమంలో స్వామి పాటలు ప్రసారమయ్యాయి. కోలిండియా స్థాయిలో 25సార్లు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని అందరి మన్ననలు అందుకున్నారు. గీత్, భజన్ ఈవెంట్లలో బహుమతులు పొంది సింగరేణికి ఖ్యాతిని తీసుకువచ్చారు. ప్రజాకవి వంగపండు రాసిన భూభాగోతం, నృత్యనాటికకు నేపథ్యగానం అందించారు. ఈ నృత్య నాటికను 1982లో దాదర్, వర్లీ(బొంబాయి)లోని తెలుగు ప్రజల మధ్య ప్రదర్శించారు.

అంతా ఒక్కటే, ఉక్కుపిడికిళ్ళు తూర్పు వంటి రంగస్థల నాటికలతో పాటు వీధినాటికలు కాలేరోళ్ళు సీసపద్యం మొదలైన వాటిలో ప్రదర్శించడంతోపాటు వీటిలో నటించడం ద్వారా స్వామికి గుర్తింపును తీసుకువచ్చాయి.

రచయితగా రాసిన గేయాల్లో కొన్ని...

- నేలతల్లినే నమ్ముకొని రైతన్నా...
- బిరబిర బీడీలు చుట్టే ఓ అక్కా...
- నల్లా బంగారానికి నష్టమెట్లవచ్చెరా...
- వీధుల వెంట ....రమేషా...సురేషా...
- ఎడారి దేశంలో నీబతుకు ఎడారే తమ్మీ...
- మల్లెపల్లి రాజమా... పల్లె ఎర్రమల్లెవు...
- సిరిసంపదలు గల్ల సిరిసిల్ల పట్నంలో...
- జొన్నల మల్యాల బిడ్డ జోహార్లు బానయ్య

" వీధుల వెంట...గల్లీ పొంట రమేషా... సురేషా అనే పాట జోష్ సినిమాకి జోష్ నిచ్చింది.


దర్శక నిర్మాత ఆర్.నారాయణమూర్తితో స్వామి

2012లో తెలంగాణ కోసం గద్దర్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ నాయకత్వాన సాగిన గోలేటి నుంచి కొత్తగూడెం వరకు బాయి నుంచి బాయికి కార్యక్రమంలో 15 రోజుల పాటు సాంస్కృతిక దళానికి స్వామి నాయకత్వం వహించారు.

పాటకు పర్యాయపదంగా...

రాష్ట్ర వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన సీడీల్లో స్వామి పాటలు దేశం కోసం, ఎర్రజెండా నీడలో, రణభేరి, ఢంకానాదం, ఎర్రకుంకుమ మొదలైన క్యాసెట్లు(సీడీలు)లో స్వామిగళమెత్తారు. కాలేరోళ్ళు, సీసపద్యం నాటికలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయిలో ఉత్తమ నటుడిగా ఎంపికయ్యారు. ఆర్. నారా యణమూర్తి పోరు తెలంగాణ సినిమాలో నటించడంతోపాటు మా భూమి, ఆయుధం నాటకాలను సింగరేణి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రదర్శన ఇవ్వడంలో ప్రముఖ పాత్ర పోషించారు.

సీఎం వ్యాఖ్యలతో కాంగ్రెస్ ప్రభుత్వంపై అనుమానాలు

- తమ భవిష్యత్తు ఏమిటోననే ఆందోళనలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు
- తెలంగాణ ప్రజానీకానికి ధైర్యం నింపే సీఎం ఇలా మాట్లాడడం దుర్మార్గం
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్


మాట్లాడుతున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

ఎల్లారెడ్డిపేట, మే 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రజలకు పెద్దలా భావించే సీఎం స్వయంగా నాతో ఏం కాదు.. నేనేం చేయలేని స్థితిలో ఉన్న.. రాష్ట్రం దివాలా తీసింది.. అప్పు పుట్ట లేదు.. అణా పైసా ఎవ్వలిత్తలేరు.. బ్యాంకులకు పోతే దొంగోని లెక్క చూస్తున్నరు.. అంటూ వ్యాఖ్యానించడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటదా..? ఉండదా..? అనే అనుమానాలు తెలంగాణ సమాజంలో తలెత్తుతున్నాయని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజానీకానికి ధైర్యం నింపే సీఎం ఇలా మాట్లాడడం దౌర్భాగ్యం.. సిగ్గుచేటని అన్నారు. ఆయన మాటలతో దేశవ్యాప్త చర్చ సాగుతోందని, తమ భవిష్యత్తు ఏమిటోననే ఆందోళనలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు పడిపోయారని పేర్కొన్నారు. ఢిల్లీకి వెళ్లి ప్రధా ని, కేంద్ర మంత్రులను కలిశానని రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్నారని అక్కడ అభినందనలు తెలుపుతూ ఇక్కడ తనకు అపాయింట్‌మెంటు ఇవ్వట్లేదని సీఎం అబద్ధాలు చెప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.

ఢిల్లీకి పోతే చెప్పులెత్తుకపోయేటోని లెక్క చూస్తుండ్రని, ఆ కల్చర్ కాంగ్రెస్‌లో ఉంటుంది కావచ్చని అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలైందని, కేసీఆర్ రూ.7 లక్షల కోట్లు అప్పుల పాలు, అధోగతి చేసిండ్రని ఎన్నికల్లో కాంగ్రెసోళ్లు, మేం చెప్పినమని అన్నారు. ఎలక్షన్లప్పుడు డబుల్ ఇంజన్ సర్కారు రావాలని కోరినం, ప్రజలను ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేసినం.. ప్రజలేం చేసిండ్రు.. ఆరు గ్యారెంటీలు, 420 హామీలను వంద రోజుల్లోనే అమలు చేస్తామని మీరు చెప్పితే నమ్మి ఓట్లేసిండ్రని అన్నారు. యేడాదిలోనే అప్పులు తీర్చడంతో పాటు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని పేర్కొంటూ అనేక ప్రాంతాల్లో బాండు పేపర్లు రాసిచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, నాయకులు సమాధానం చెప్పాలని ప్రజలు నిలదీస్తారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆ రహదారిని జాతీయ రహదారిగా అభివృద్ధి చేయడం కోసం సిద్ధంగా ఉన్నామని 2022లోనే ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాన్ని విరమించుకోకుండా కేంద్ర ప్రభుత్వంపై బురద జల్లే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.

రాహుల్, ప్రియాంకగాంధీలు సంవిధాన్‌పై ప్రతిజ్ఞ చేసి చెప్పాలి

తెలంగాణలో జరిగిన గత ఎన్నికల్లో సంవిధాన్ పుస్తకం చేత పట్టుకుని కేసీఆర్ అప్పులు చేశారు మేం తీర్చుతాం.. ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామంటూ రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలు ప్రతిజ్ఞ చేసి పోయిండ్రు.. అదే సంవిధాన్ బుక్ పట్టుకుని రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలు తెలంగాణ రాష్ట్రానికి రావాలని, ప్రజలను మేం సమీకరించి బహిరంగ సభను పెడ్తాం.. ప్రజలు అడిగే ప్రశ్నలకు ప్రతిజ్ఞ చేసి చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటాలు వాస్తవమేనని అంగీకరించగలరా..? అని ప్రశ్నించారు. దేశంలో ఉగ్ర, తీవ్ర వాదాన్ని తుద ముట్టించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. తుపాకీ ద్వారా సాధించేది ఏమీ లేదని అన్నారు. కర్రెగుట్టల్లో మావోలపై 'ఆపరేషన్ కగార్' పేరిట కేంద్ర బలగాలు వేట సాగిస్తుండడం పట్ల మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డిలు రెండు నాల్కల ధోరణిని అవలంభిస్తున్నారని ఆరోపించారు. అమాయకులైన ఆదివాసీలు, ప్రజలను పొట్టపెట్టుకుంటున్న వారికి మద్దతు పలకడం ఏం నీతి అని ప్రశ్నించారు. మావోలపై నిషేదం ఎత్తివేసే దమ్ము సీఎంకు ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు.

అమ్మవారిని దర్శించుకున్న మంత్రి సంజయ్

ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామంలో కొనసాగుతున్న పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆయనకు ప్రజలు ఘనస్వాగతం పలికారు.పారిశుధ్య కార్మికులను మంత్రి బండి సంజయ్ సన్మానించారు. సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలోని సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఐలు రమాకాంత్, లక్ష్మణ్, ప్రత్యేక పోలీసులు భారీ బందోబస్తు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, మండల అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, నాయకులు తిరుపతి, బుగ్గారెడ్డి, లక్ష్మారెడ్డి, శంకర్, మల్లేశం, మల్లారెడ్డి, నరేశ్, కిరణ్ నాయక్, గాల్‌రెడ్డి, రాజిరెడ్డి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

'రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేపట్టాలి'

మెట్‌పల్లి రూరల్, మే6 (ఆంధ్రజ్యోతి) : రైతులను ఇబ్బంది పెట్టకుండా వరి ధాన్యం కొనుగోళ్లను తొందరగా చేపట్టాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ నిర్వహకులకు సూచించారు. మంగళవారం మండలంలోని వెల్లుల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డితో కలిసి పరిశీలించారు. కేంద్రాల్లోని కుప్పలు, ధాన్యం మ్యాచర్ పరిశీలించి రైతులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. కేంద్రాల్లో గన్ని సంచుల కొరతతో పాటు హమాలీ సమస్యలు ఉన్నాయని రైతులు తెలిపగా అడిషనల్ కలెక్టర్ లత, డీసీవో మనోజ్‌లకు ఫోన్ ద్వారా సమస్యను తెలిపి రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా నిర్వాహకులు కొనుగోళ్లపై నిర్లక్ష్యం చేయకుండా త్వరతగతిన పూర్తి చేసి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎల్ఎస్‌సీఎస్ చైర్మన్ మారు మురళీధర్‌రెడ్డి, మాజీ సర్పంచు పీసు తిరుపతిరెడ్డి, నాయకులు నల్ల తిరుపతిరెడ్డి, ముత్యాల నరేష్ పాల్గొన్నారు.


ధాన్యం తేమ యంత్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

కాటమయ్య రక్షణ కిట్లు అందజేత

మెట్‌పల్లి రూరల్, మే, 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆత్మకూర్ గ్రామంలోని గీతా కార్మికులకు బీసీ సంక్షేమ జిల్లా అధికారి సునీత, ఎక్సైజ్ సీఐ వినోద్‌రాథోడ్‌ల పాటు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే కాటమయ్య రక్షణ కిట్‌లను అందజేశారు. ముందుగా రేణుక ఎల్లమ్మ ఆలయంలో అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికులు రక్షణ కవచాలు లేకుండా కల్లు కోసం చెట్లు ఎక్కవద్దన్నారు. కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, నాయకులు చౌటుపల్లి అంజయ్య, పుల్ల జగన్‌గౌడ్, ముద్దాం నర్సింహులు, ఎక్సైజ్ అధికారులు, గీతా కార్మికులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మెట్‌పల్లిటౌన్, మే 6(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెట్‌పల్లి పట్టణ, మండలంకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మెట్‌పల్లి పట్టణంకు చెందిన 16 మందికి 3,76,500 రూపాయలు, మెట్‌పల్లి మండలంకు 23 మందికి 6,77, 500 రూపాయల చెక్కులను ఆయన లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

●కోరుట్ల రూరల్: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పంపిణీ చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 40 మందికి రూ.11.75 లక్షల విలువగల చెక్కులను ఎమ్మెల్యే సంజయ్ అందించారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపి అందించారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నప్పుడు ప్రత్యేకంగా పథకాలను రూపొందించి నిరుపేదలకు అందించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం మరిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోట నారాయణ, సర్పంచ్ ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు రాజేష్, బీఆర్ఎస్ నాయకులు సందయ్య, అన్వర్, గోపాల్, మోహన్ రెడ్డి, ఫహీం పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


లబ్దిదారు ఇంట్లో సహపంక్తి భోజనం చేస్తున్న విప్ ఆది శ్రీనివాస్

మేడిపల్లి, మే 6(ఆంధ్రజ్యోతి) : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రంలోని ప్రతి నిరుపేద సన్న బియ్యం తినాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారన్నారు. మంగళవారం మేడిపల్లి మండల కేంద్రంలో సన్నబియ్యం లబ్దిదారులు గాదం అశోక్-భార్గవి ఇంటిలో కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే సహపంక్తి భోజనం చేశారు. అనంతరం 28 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, మరియు 40 మందికి రూ.18 లక్షల 39 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వినోద్, కాంగ్రెస్ నేతలు రమేష్‌రెడ్డి, బొంగోని రాజాగౌడ్, నాగరాజు, బలగంరాజేష్, రావుశ్రీనివాస్‌రావు, ఇజ్రాయిల్, సాలమాన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నేషనల్ హైవే ఈఈ

జగిత్యాల, మే 6 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్ ఇటీవల నేషనల్ హైవే ఈఈగా బాధ్యతలు చేపట్టిన గులాబ్ సింగ్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన గులాబ్ సింగ్‌ను ఎమ్మెల్యే సంజయ్ అభినందించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

జగిత్యాల అర్బన్, మే 6 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ, బికాం విద్యార్థుల వీడ్కోలు ఉత్సవాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ వీడ్కోలు కేవలం ఒక కోర్సుకు సంబంధించినది మాత్రమే అని ప్రతి విద్యార్థి నిత్య విద్యార్థిగా ఉన్నపుడే అవకాశాలను అందిపుచ్చుకుంటాడని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పలెర్ల నరేష్, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, సిబ్బంది సాల్గొన్నారు.

పాడి పరిశ్రమను పెంపొందించుకోవాలి

సారంగాపూర్, మే6 (ఆంధ్రజ్యోతి): రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను పెంపొందించుకోవాలని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి అన్నారు. మండలంలోని బట్టపెల్లి గ్రామానికి వచ్చిన సందర్భంలో గ్రామానికి చెందిన మర్రిపెల్లి గంగయ్య, వ్యవసాయం సాగుతో పాటు అదనంగా గొర్రెలను పెంచుకుంటున్నాడు. ఈ సందర్భంగా గొర్రెల మందను సందర్శించారు. అనంతరం గొల్లపెల్లి రామచంద్రం అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంటన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోండ్ర రాంచందర్‌రెడ్డి ఉన్నారు.

విద్యుదాఘాతంతో గొర్రెలు మృతి

మల్లాపూర్, మే 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన సంపతి ఆశాలుకు చెందిన గొర్రెలు విద్యుదాఘాతంతో మృతిచెందాయి. మంగళవారం గ్రామ శివారులో గొర్రెలు మేపుతుండగా ప్రమాదవశాత్తు తెగి కింద పడిన విద్యుత్ వైర్‌కు తగిలిన ప్రమాదంలో గొర్రెలు మృతి చెందాయి. దీంతో రూ.32వేల ఆస్థి నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని రైతు కోరాడు.

విద్యుదాఘాతంతో గేదెలు మృతి

బుగ్గారం, మే 6 (ఆంధ్రజ్యోతి): బుగ్గారం మండలం చందయ్య పల్లెకు చెందిన పాడి గేదెలు విద్యుదాఘాతంతో మృతి చెందాయి. మంగళవారం ఉదయం గేదెలు మేత కోసం చిన్నాపూర్ గ్రామ శివారులోకి వెళ్లగా విద్యుత్ తీగలు తెగి కింద పడిపోవడంతో చందయ్యపల్లెకు చెందిన బియ్యాల చంద్రయ్య, గాదే లచ్చయ్య, చల్ల లచ్చయ్య, చల్ల భూమక్కలకు సంబంధించిన నాలుగు గేదెలు మృత్యువాతపడ్డాయని స్థానికులు తెలిపారు. పరిహారం ఇప్పించాలని రైతులు కోరుతున్నారు. సంఘటనా స్థలాన్ని వెటర్నరీ అధికారులు తిరుపతిగౌడ్, ప్రశాంత్, జూనియర్ లైన్‌మన్ గిరి, చిన్నాపూర్ పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్ సందర్శించారు.

బ్రహ్మంగారి కల్యాణానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

కొడిమ్యాల, మే6(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించు గోవిందమాంబ బ్రహ్మం గారి కల్యాణానికి మంగళవారం ఆహ్వాన పత్రికను చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యంకు మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణులు అందించారు. ఆహ్వాన పత్రికను అందించిన వారిలో విశ్వబ్రాహ్మణ సంఘం(కర్రపని)నాయకులు కంచర్ల రవి. కంచర్ల స్వామి, కంచర్ల సత్యనారాయణ, కంచర్ల మొగిళి ఉన్నారు.

విద్యార్థులకు అభినందన

బుగ్గారం, మే 6 (ఆంధ్రజ్యోతి): బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో వంద శాతం ఫలితాలతో పాటు అత్యుత్తమ మార్కులు సాధించడం అభినందనీయం అని ప్రధానోపాధ్యాయులు మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పాఠశాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. మండల రెండవ టాపర్‌గా నిలిచిన కే. ఐశ్వర్య 539, మూడవ టాపర్ బి. కీర్తన 538లను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు కంప్యూటర్ ప్రింటెడ్ మెమోలు, స్టడీ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు శ్రీనివాస్, లచ్చన్న, అశోక్, మనోహర్ సతీష్, కృష్ణకుమారి, సీఆర్పీ పురుషోత్తం సిబ్బంది నాగరాజు, నర్సయ్య పాల్గొన్నారు.

మాజీ మంత్రి ప్రత్యేక పూజలు

ధర్మపురి, మే 6 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలోని నాగమయ్య దేవాలయ పునఃప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను ప్రముఖ వేద పండితులు కొరిడె చంద్రశేఖర్‌శర్మ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నాగమయ్య ఆలయ పునరుద్ధరణ కోసం రూ.15 లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. అలాగే ఆయన స్థానిక శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శనం చేసుకన్నారు. వేదపండితులు, అర్చకులు ఆయనను ఘనంగా ఆశీర్వదించారు. స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు బహూకరించి సత్కరించారు. ఆయన వెంట డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఇందారపు రామయ్య, ధర్మపురి మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ ఉన్నారు.

బోర్‌వెల్ ఏర్పాటు

ధర్మపురి, మే 6 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి పట్టణంలోని 11వ వార్డులో నీటి మంగళవారం బోర్‌వెల్ ఏర్పాటు చేశారు. వార్డులో నీటి సమస్య తీవ్రంగా ఉందని మాజీ కౌన్సిలర్ జక్కు పద్మ, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్ కలిసి ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్లారు. వెంటనే ఆయన బోర్‌వెల్ మంజూరు చేయించారు. ప్రభుత్వ విప్‌కు మాజీ కౌన్సిలర్ పద్మ, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

పెగడపల్లి, మే 6 (ఆంధ్రజ్యోతి) : ధాన్యం కొనుగోల్లు వేగవంతం చేయాలని పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములుగౌడ్ పేర్కొన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలోని సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం మార్కెట్ చైర్మన్ రాములు గౌడ్ తనిఖీ చేశారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసిపోకుండా త్వరితగతిన తూకం వేస్తూ , తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ తడకమడ్ల గోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విజయభాస్కర్ , నాయకులు ఆకుల విష్ణు, శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

●వెల్గటూర్, మే 6 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి అడ్లూరి కాంతా కుమారి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డిలు సూచించారు. వెల్గటూర్ మండలంలోని పాశిగామ, కోటిలింగాల, ముక్కట్రావ్‌పేట, ముత్తునూరు, రాంనూరు, గ్రామాల లోని వడ్ల కొనుగోలు కేంద్రాలను మంగళవారం సందర్శించారు. కార్యక్రమంలో తహశీల్దార్ శేఖర్, ఏఎంసీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి పాల్గొన్నారు.

వైభవంగా నరసింహ నవరాత్రోత్సవాలు


స్వామికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

ధర్మపురి, మే 6 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలో నాలగవ రోజు మంగళవారం శ్రీ నృసింహ నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ తదితర వేదబ్రాహ్మణుల మంత్రోచ్చరణల మధ్య ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, అర్చకులు పురుషసూక్త, శ్రీసూక్త, కల్పోక్త, వ్యాసపూర్వక, శోడషోపచార పూజ, సహస్ర నామార్చన, పంచోపనిషత్తులచే రుద్రాభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. దేశంలో దుర్భిక్ష నివారణ కోసం, సువృష్టి ప్రాప్తికై, సకల ఈతి బాధల నివారణ, అనువాహక హోమాలు నిర్వహించారు. సామవేద పారాయణంతో అభిషేక పూజలు, వాస్తు, యోగిని, క్షేత్ర పాలక, నవగ్రహ, సర్వతోభద్ర మండల స్థాపిత దేవతా పూజలు, సహస్ర, వరుణ, కళశ స్థాపన పూజలు, స్థాపిత దేవత హోమాలు నిర్వహించారు. అలాగే లోక కళ్యాణార్థం లక్ష్మీ నారసింహ, మూల మంత్ర, వరుణ మూల మంత్ర, రుద్ర హోమాలు నిర్వహించారు. ఉదయం నుంచి క్షేత్రానికి చేరుకున్న భక్తులు గోదావరి నదిలో స్నానాలు ఆచరించారు. అనంతరం ఆలయానికి చేరుకున్న భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, వేదపారాయణదారు పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.

అంబారిపేటలో బడిబాట

కథలాపూర్, మే6(ఆంధ్రజ్యోతి): మండలంలోని అంబారిపేటలో మంగళవారం ఉపాధ్యాయులు ముందస్తు బడి బాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించే ఉచిత వసతుల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు గోపు శ్రీనివాస్, చీటి విద్యాసాగర్‌రావు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సులోచన, కరిపె మణెమ్మ, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జవ్వాజి రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

కొడిమ్యాల, మే 6(ఆంధ్రజ్యోతి) : మండలంలోని పూడూర్ రైతు వేదిక భవనంలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా విత్తనాల కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. విత్తనాల మొలక శాతం, నాణ్యత గురించి, ఆయిల్ పాం సాగుపై అవగాహన కలిపించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఏఈవో రాజేష్, మాజీ సర్పంచు రాంరెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ధర్మపురి, మే 6 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి మండలంలోని మగ్గిడి ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ ఒక్కొక్క గ్రూపులో 40 సీట్లు ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు.

నేల రాలిన మామిడి

మల్యాల, మే 6(ఆంధ్రజ్యోతి): మండలంలో సోమవారం రాత్రి వీచిన గాలి దుమారంకు గొర్రెగుండం, మద్దుట్ల తదితర గ్రామాల్లో మామిడి కాయలు నేలరాలాయి. అలాగే వరిధాన్యం కూడా స్వల్పంగా తడిచినట్లు పలువురు రైతులు తెలుపగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

మల్యాల, మే 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని నూకపల్లిలో మంగళవారం నిర్వహించిన రేణుక ఎల్లమ్మ పట్నాల కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఆలయ వార్షిక ఉత్సవాలలో భాగంగా ఎల్లమ్మ ఆలయంలో గీత కార్మిక కుటుంబాలతో కలిసి పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

మాజీ సర్పంచ్‌కు పరామర్శ

జగిత్యాలరూరల్, మే 6 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల రూరల్ మండలం గుల్రాజ్‌పల్లికి చెందిన సీనియర్ నాయకుడు బాలముకుందంపై తన ప్రత్యర్థి దాడి చేసి గాయపర్చాడు. దీంతో బాలముకుందం జగిత్యాల లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ బాలముకుందం ను పరామర్శించాడు. దాడి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన చికిత్స అందిం చాలని డాక్టర్లకు సూచించారు. ఎమ్మెల్యే వెంట మండల నాయకులు, తాజామాజీసర్పంచులు ఉన్నారు.

బీజేపీ పట్టణ అధ్యక్షుడిగా మల్లారెడ్డి

రాయికల్, మే 6 (ఆంధ్రజ్యోతి): రాయికల్ పట్టణానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు, కిసాన్ మోర్చా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుర్మ మల్లారెడ్డిని రాయికల్ మున్సిపల్ బీజేపీ పట్టణ అధ్యక్షునిగా నియమిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు తెలిపారు. మల్లారెడ్డి బీజేపీ క్రియాశీల సభ్యునిగా కొనసాగుతూ ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్, కిసాన్ మోర్చా విభాగాల్లో చురుకుగా పాల్గొన్నాడు. తనపై నమ్మకంతో పట్టణ అధ్యక్షునిగా నియమించిన జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, మాజీ అధ్యక్షుడు మోరపెల్లి సత్యనారాయణ రావు, ఎంపీ ధర్మపురి అర్వింద్, నియోజకవర్గ ఇన్‌చార్జి బోగ శ్రావణిల, పట్టణ మాజీ అధ్యక్షుడు కల్లెడ ధర్మపురి, సీనియర్ నాయకులు, యువ మోర్చా, కిసాన్ మోర్చా, మండల నాయకు కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ మండల అధ్యక్షుల నియామకం

గొల్లపెల్లి, మే 6 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ గొల్లపల్లి మండల శాఖ అధ్యక్షుడిగా గొల్లపెల్లి మండల కేంద్రానికి చెందిన చెవుల మద్ది శేఖర్‌ను నియమిస్తూ బిజేపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి కృషి చేసిన నియోజక వర్గం ఇంచార్జి కన్నం అంజన్న, అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాబాబు, కస్తూరి సత్యం, కట్ట మహేష్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

●సారంగాపూర్:భారతీయ జనత పార్టీ సారంగాపూర్ మండల అధ్యక్షులుగా పోచంపేట గ్రామానికి చెందిన రెంటం జగదీష్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబుకు, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఫేస్‌బుక్‌లో అవమానకర పోస్ట్ పెట్టిన వ్యక్తిపై ఫిర్యాదు

కథలాపూర్, మే 6 (ఆంధ్రజ్యోతి) : భారతీయ జనతా పార్టీని కించపరిచేలా ఫేస్‌బుక్‌లో పోస్ట్ పెట్టిన వ్యక్తిపై మంగళవారం కథలాపూర్ ఎస్సై నవీన్‌కుమార్‌కు బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. భారతదేశంలో నివసిస్తున్న పాకిస్థాన్ వ్యక్తులను వెంటనే ఆ దేశానికి పంపించేయాలని తాము తహసీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చిన అంశాన్ని ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేస్తే కోరుట్లకు చెందిన ఓ వ్యక్తి తమను కించపరిచేలా పోస్ట్ చేశాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపల్లి గోపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మల్యాల మారుతి ఉన్నారు.

నకిలీ కరెన్సీ నోట్ల చలామణి ముఠా అరెస్ట్

ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు -వివరాలు వెల్లడించిన డీఎస్పీ రఘుచందర్

వెల్గటూర్, మే 6 (ఆంధ్రజ్యోతి): వెల్గటూర్ మండలంలోని స్తంభంపల్లి శివారులో గల హరిత హోటల్ వద్ద నకిలీ కరెన్సీ నోట్ల ముఠాను పట్టుకొని ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ తెలిపారు. వెల్గటూర్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. బీర్‌పూర్ మండలం తుంగూరు గ్రామానికి చెందిన పాలాజి శ్రీనివాస్, వెల్గటూర్ మండలం చెగ్యాంకు చెందిన విజయ్ సాగర్‌తో అతడికి తెలిసిన దస్తురాబాద్ మండలం చెన్నూరు గ్రామనికి చెందిన ఎంబడి మల్లేష్, కడెం మండలం నర్సింగపూర్ గ్రామానికి చెందిన అల్లేపు రాజు, దస్తురాబాద్ మండలం బుట్టాపూర్ గ్రామానికి చెందిన మగ్గిడి కిషన్ అను వారికి కొన్ని కంపెనీలు ఉన్నాయని చెప్పాడు. ఈ కంపెనీలలో నకిలీ రూ.500 నోట్లను ఒక రసాయన ద్రవంలో ముంచగానే ఒరిజినల్ రూ.500 నోట్లుగా మారుతాయని తెలిపాడు. ఈ క్రమంలో ఫిబ్రవరి 17న కంది నరేష్, పాలాజి శ్రీనివాస్‌లు విజయ్‌సాగర్‌ను జన్నారం మండలం ఇంధనపల్లికి తీసుకవెళ్లారు. రూ.7లక్షల ఒరిజినల్ నోట్లు ఇస్తే రూ.35 లక్షలు ఇస్తామని తెలిపారు. ఈ క్రమంలో మార్చి 4న విజయ్‌సాగర్ తన వద్ద ఉన్న రూ. 7లక్షలు ఎంబడి మల్లేష్‌కు ఇచ్చాడు. రూ.35 లక్షల నోట్లను కోటిలింగాల వద్దకు వస్తే ఇస్తామని చెప్పారు. దీనితో విజయ్ సాగర్ వారితో పాటు కోటిలింగాల వద్దకు వచ్చాడు. వారు విజయ్‌సాగర్‌కు కారు వెనుక సీటులో బ్యాగులో పిల్లలు ఆడుకునే 500 రూపాయల బొమ్మ నోట్ల కట్టలను చూపించారు. ఇంతలో ఎంబడి రాజశేఖర్, కార్తిక్‌లు అక్కడకు వచ్చి మేము పోలీసులమని బెదిరించి నిందితులతో కలిసి విజయ్ సాగర్ ఇచ్చిన రూ.7లక్షలతో పారిపోయారు. బాధితుడు విజయ్ సాగర్ ఇచ్చిన ఫిర్యాదుతో ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ ఉమాసాగర్ సిబ్బందితో కలిసి స్తంభం శివారు లోని హరిత హోటల్ వద్ద వెహికిల్ చెకింగ్ నిర్వహించి నకిలీ నోట్ల ముఠా పాలాజి శ్రీనివాస్ (35), అల్లేపు రాజు (30), ఎంబడి మల్లేష్ (36),వెంబడి రాజశేఖర్ (33), కంది నరేష్ (32) అనే వ్యక్తుల ను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు. వారి వదద్ద లభించిన రెండు లక్షల నాలుగు వేలు ఇరిజినల్ నోట్లు, 6 నలుపు రంగు నోట్లు, 570 పిల్లలు ఆడుకునే రూ.500 బొమ్మ కరెన్సీ నోట్లు, ఒక ఆల్టో కారు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వివరించారు. మగ్గిడి కిషన్, బియ్యాల నవీన్, కార్తిక్‌లు పరారీలో ఉన్నారని తెలిపారు. ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి, వెల్గటూర్ ఎస్ ఐ ఉమాసాగర్,. దర్మపురి ఎస్ఐ ఉదయ్ కుమార్, బుగ్గారం ఎస్ఐ శ్రీధర్ రెడ్డి లతో పాటు కానిస్టేబుల్ కిరణ్, ఆదిల్‌లను డీఎస్పీ అభినందించారు.


నిందితుల అరెస్ట్ చూపుతున్న పోలీసులు

రాజ్యాంగ పరిరక్షణకు కృషి

మల్లాపూర్, మే 6 (ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని సాతారం, గుండంపల్లి గ్రామాల్లో రాజ్యాంగ పరిరక్షణపై జలపతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కల్పిస్తూ చేపట్టిన పాదయాత్రలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నల్ల రాజన్న, నర్సయ్య, ముత్యం, రవీందర్, రమేష్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

కొడిమ్యాల, మే6(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి మండల కేంద్రానికి చెందిన చెన్న వెంకటేశ్వర్లుమంజుల దంపతులు 25వేల 116 రూపాయల నగదును అందించినట్లు ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు అంకం రాజేశం, ఆలయ పూజారి నాగరాజు రమేష్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి విరాళం అందించిన దాతలకు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు


ఆలయంలో పల్లకి సేవ నిర్వహిస్తున్న భక్తులు

మెట్‌పల్లి రూరల్, మే, 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వేంపేట గ్రామంలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా కొనసాగుతున్నాయి. ఉదయం నుంచి స్వామి వారిని పంచామృతాలతో అభి షేకాలు, అలంకరణ, అర్చనలు తదితర కార్యక్రమాలు చేపట్టారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ శృంగేరి విరూపాక్ష మఠం అనంతపూరం శ్రీజగద్గురు శంకర దత్తాత్రేయ మహసంస్థానకుడు విద్యాన్రసింభ భారతి మహాస్వామి హాజరవగా పురోహితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రధానార్చకులు శ్రీచక్రపాణి వామనాచార్యులు వేద మంత్రోత్సవాల మధ్య ఉదయం కర్మ పుణ్యాహవాచనం, నిత్యహోమము, బలిహరణము, సుదర్శన హోమం, తీర్థప్రసాద వితరణ వంటి కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం నిత్య హోమము, బలిహరణము, పూర్ణాహుతి, తీర్థప్రసాద వితరణ, వంటి కార్యక్రమాలు చేశారు. అనంతరం పురవీధుల గుండా స్వామి వారి పల్లకి సేవ కార్యక్రమాన్ని ఆలయాభివృద్ధి కమిటీ నిర్వహకులు చేపట్టగా భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికి స్వామి వారిని దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విద్యాన్రసింభ భారతి మహాస్వామి తీర్థప్రసాదాలు అందజేసి ఆశ్వీరదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్ల చంద్రశేఖర్‌గౌడ్, నల్ల తిరుపతిరెడ్డి, ఆలయాభివృద్ధి కమిటీ నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్ర స్వామి జాతర

కోరుట్ల రూరల్, మే 6 (ఆంధ్రజ్యోతి) :మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామంలో మంగళవారం వీరబ్రహ్మేంద్ర స్వామి జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో అర్చన అభిషేక కార్యక్రమాలను నిర్వహించిన వేద పండితులు కళ్యాణంను జరిపారు. నిర్వహకులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంలో నిర్వహించంగా కోరుట్ల ఎమ్మెల్యే ప్రారంబించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని అన్నప్రసాదంను స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

పాలనలో కాంగ్రెస్ విఫలం

మెట్‌పల్లిటౌన్, మే 6(ఆంధ్రజ్యోతి) : ఎన్నికల సమయంలో చేతకాని హామీలు ఇచ్చి ఇప్పుడు పాలన చేయలేక విఫలమైన కాంగ్రెస్ పార్టీ విఫలమైందని బీజేపీ నాయకులు, అడ్వకేట్ కట్కం వేణుగోపాల్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి తెలంగాణ ను మోసం చేశారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు ఇప్పుడు డబుల్ ఇంజన్ పరిపాలన కావాలని కోరుకుంటున్నారని రాబోయే కాలంలో విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, మేధావులు, మహిళలు బీజేపీ పాలనకు స్వాగతం పలుకుతున్నారని అన్నారు.

ఆర్థిక సహాయం

వెల్గటూర్, మే 6 (ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్న ఓ మిత్రుడికి అండగా నిలిచి అందరిచే శభాష్ అనిపించుకున్నారు 2009 విద్యా సంవత్సరంకు చెందిన పదవ తరగతి మిత్ర బృందం. ముత్తునూర్ గ్రామానికి చెందిన కండ్లె శామ్యూల్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం రూ.15,900లు అందజేసి అండగా నిలిచారు. తదుపరి కార్యక్రమానికి కావలసిన ఆర్థిక సహాయాన్ని తమవంతుగా అందిస్తూ మానవీయతను చాటుకున్నారు. ఎస్సెస్సీ 2009 ఫౌండేషన్ ద్వారా స్నేహితులందరూ కలిసి 15,900 రూపాయలు సేకరించి బాధిత మిత్రునికి అందజేశారు. వారు అందించిన ఆర్థిక సాయం కుటుంబానికి ఎంతో భరోసాగా, ఓదార్పుగా నిలిచింది.